# వడ్రంగి - గొడ్డలి

అనగనగా ఒక ఊర్లో రామయ్య, భీమయ్య అనే ఇద్దరు వడ్రంగులు ఉండేవాళ్ళు. రామయ్య ఏమో బహు కష్ట జీవి. రోజూ అడవికి వెళ్ళి కట్టెలు కొట్టుకుని తెచ్చి వాటితో బొమ్మలూ అవీ చేసి , వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో కాలం గడుపుతూ ఉండేవాడు.

భీమయ్య ఏమో పనీ పాట లేకుండా ఎవడు ఊరికే డబ్బులు ఇస్తాడా అని చూస్తూ ఉండేవాడు అన్న మాట.

ఒకరోజు రామయ్య కట్టెలు కొట్టడానికి అడవిలోకి పోగా , చేతిలో ఉన్న గొడ్డలి పట్టు సడలి పక్కనే ఉన్న నదిలో పడిపోయింది. అయ్యో ఉన్న ఒక్క గొడ్డలి పోయిందే అని రామయ్య ఏడుస్తూ ఉండగా, ఆ దుఃఖం చూసి ఆ నదిలో ఉన్న ఒక దేవత ప్రత్యక్షమై , ఎందుకు దుఃఖిస్తున్నావు అని అడిగింది. అప్పుడు రామయ్య, నా గొడ్డలి పోయింది అని చెప్పగానే ఆ దేవత వెంటనే నీట్లో మునిగి , ఒక బంగారు గొడ్డలి తెచ్చి ఇచ్చింది. రామయ్య "ఈ గొడ్డలి నాది కాదు తల్లీ" అని చెప్పాడు. ఆ దేవత మళ్ళీ మాయమయ్యి ఒక వెండి గొడ్డలి తెచ్చి ఇచ్చింది.రామయ్య "ఈ గొడ్డలి నాది కాదు తల్లీ" అని చెప్పాడు. ఆ దేవత మళ్ళీ మాయమయ్యి ఒక ఇనుప గొడ్డలి తెచ్చి ఇచ్చింది.రామయ్య "ఈ గొడ్డలి నాదే తల్లీ" అని సంతోషంగా చెప్పాడు. అప్పుడు ఆ దేవత రామయ్య నీతి నిజాయితికి సంతోషించి , బంగారు వెండి గొడ్డళ్ళు కూడా బహుమానంగా ఇచ్చి మాయమయ్యింది.

అలా వచ్చిన బంగారు గొడ్డలి, వెండి గొడ్డలి అమ్ముకుని రామయ్య మంచి బట్ట, ఇల్లు సమకూర్చుకునాడు. ఇది చూసి మన భీమయ్యకి కూడ ఆశ కలిగింది. బహుశా రామయ్యకి అడవిలో ఎదో ఒక నిధి దొరికి ఉండవచ్చు అని, రామయ్యని అడిగి అసలు విషయం తెలుసుకున్నాడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సరే అని తరువాత రోజే బయలుదేరి , అడవికి వెళ్ళి కట్టెలు కొడుతున్నట్టుగా నటిస్తూ తన గొడ్డలి ని నదిలోకి విసిరేసి దొంగ ఏడుపులు ఏడ్వటం ప్రారంభించాడు.

ఈ ఏడుపులు చూసి మన దేవత మళ్ళీ ప్రత్యక్షమయ్యింది. ఎందుకు దుఃఖిస్తున్నావు అని అడగగా, మన భీమయ్య గొడ్డలి పోయింది అని చెప్పాడు. అప్పుడు దేవత మాయమయి బంగారు గొడ్డలి తీసుకుని వచ్చింది. అది చూడగానే భీమయ్య" ఆ గొడ్డలి నాదే" అని జవాబు చెప్పాడు. అప్పుడు ఆ దేవత మళ్ళీ నీట్లో మునిగి వెండి గొడ్డలి తీసుకుని వచ్చింది. భీమయ్య మళ్ళీ " ఆ గొడ్డలీ నాదే" అని చెప్పాడు. దేవత మళ్ళీ మాయమై ఈ సారి ఇనుప గొడ్డలి తీసుకుని వచ్చింది. అప్పుడు మన భీమయ్య " ఆ గొడ్డలి నాది కాదు" అని బదులు చెప్పాడు. దాంతో కోపించిన ఆ దేవత, అన్ని గొడ్డళ్ళు తీసుకుని మాయమై పోయింది. మన భీమయ్యకి ఉన్నది కూడా పోయింది. ఏడుస్తూ ఇంటికి పోయాడు

**మరి పిల్లలూ ఈ కథలో నీతి ఏమిటి ?**

**దురాశ దుఃఖానికి చేటు. కాబట్టి దురాశ ఎన్నటికీ కూడదు.**

Keywords: Vadrangi Goddali Katha, Neeti Kathalu, Pillala Neeti Kathalu, Baalala Neethi Kathalu, Telugu lo china pillala kathalu

Vamsi M Maganti
www.maganti.org
contact@maganti.org



PDF created with pdfFactory trial version www.pdffactory.com